BHARATH SAMACHAR DIGITAL

24, సెప్టెంబర్ 2025, బుధవారం

భారత్ సమాచార్

# ‘ఓట్ చోర్’పై కాంగ్రెస్ నిరసనలు.. ఇంటింటికీ సంతకాల సేకరణ



**భారత్ సమాచార్.నెట్, మెదక్:** ఏఐసీసీ ఆదేశాలతో, ‘ఓట్ చోర్’ (ఓట్ల దొంగతనం) విషయంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు ఏఐసీసీ ఇంఛార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు.

ఈ నెల 15 నుంచి వచ్చే నెల 15వ తేదీ వరకు నెల రోజుల పాటు “గడప గడపకూ సంతకాల సేకరణ” ఉద్యమాన్ని చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫారమ్‌ను వాట్సాప్‌లో పంపనున్నట్లు తెలిపారు. తమ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు సంతకాలు సేకరించి, వాటిని మండలాల వారీగా జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్‌కు అందజేయాలని విజ్ఞప్తి చేశారు.

## మరిన్ని కథనాలు

విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది: కలెక్టర్

© 2025 Bharath Samachar